# వ్యాస తరంగిణి

డా. జె. సీతాపతి రావు



# ద్వాదశ వ్యాస తరంగిణి

## (పరిశోధన వ్యాసాలు)


డా. జె. సీతాపతి రావు

తెలుగు ఉపన్యాసకులు.

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం,

నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, 521202

**Dwadasa Vyasa Tarngini (Research Articles)**

**by Dr. J. Seethapathi Rao, M.A. (Tel&Sans), M. Phil., Ph.D.,**
**RGUIIIT, NUZVIDU, KRISHNA (DT)**
**521202. ANDHRA PRADESH ( STATE), INDIA.**

---

Cover pages designed by P. Vamshi Seshasayan
M.Tech., Student, RGUKT, Nuzvidu.

First Edition: 2013
Copies:500

© Author

Copies available at:
J.K.V.M. SHARMA, (PUROHIT)
D.NO. 13- 38, OPP: ELECTRICAL SUB STATION
BACK OF NAVATHA TRANSPORT OFFICE, R.R. V. PURAM
NEAR: GOPALA PATNAM, VISAKHAPATNAM- 29
ANDHRA PRADESH, INDIA

**and at** all leading book shops in A.P.

**Category 5/2012- ISBN**
**ISBN 978-81-925716-0-7**

**email: seethuphd@gmail.com**

**Price: Rs. 100/- $ 10**

Printed at Nataraj Press, Nuzvid

# విషయ సూచిక


అభినందన 9 – 9

–ఆచార్యబేతవోలు రామబ్రహ్మం

జిజ్ఞాస+ పరిశీలన+విశ్లేషణ= కొత్త కోణాల ఆవిష్కరణ 10–12

–ఆచార్య పరిమి రామనరసింహం

ఓ మారు చదువుతారా... 13–14

–డా. జె. సీతాపతిరావు

1. 'ద్రౌపది' తత్త్వం (యార్లగడ్డవారి నవల) – వివేచన 15 – 33
2. అర్థం + కామం x ధర్మం (ఘర్షణల జీవితం!) = ? పయనం 34 – 51
3. సర్వస్వకోశాలు–ఆవశ్యకత 52 – 59
4. తెలుగుకు సాంకేతిక ప్రేరణోపకరణంగా 'బొమ్మాట'(యానిమేషన్) 60 – 66
5. న కర్తా కస్యచిత్ నియోగే... 67 – 73
6. నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి?! 74 – 83
7. నృత్యసహిత నాటకాంతం హి సాహిత్యం – అనుశీలన 84 – 91
8. 'పర్వ' నవల – దాని పరమార్థం 92 – 104
9. శేషేంద్ర ఉక్తి – వైవిధ్యాలకు అనురక్తి 105 –111
10. రాజశేఖరుడి హరణ పద్ధతులు – అనువాద విధానంగా అనువర్తన 112 –122
11. కవులకు భూత, భవిష్యమణి 'లక్షణ శిరోమణి' 123 –128
12. గీతలబొమ్మ(కార్టూన్)లే సమాజపు తలరాతలు, చురకలు, సందేశ, హాస్యపు జల్లులూను 129- 134

# 1. 'ద్రౌపది' తత్త్వం (యార్లగడ్డవారి నవల) - వివేచన

-డా. జె. సీతాపతిరావు, తెలుగు ఉపన్యాసకులు,
రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, నూజివీడు.

యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ 'ద్రౌపది' పేరుతో ఒక నవలను రాశారు. పేరునుబట్టి ఈ నవల మహాభారతంలోని ద్రౌపది కథే. భారతంలో ఈ కథ ఉంది కదా!. ఐతే మరి ఈ నవల ఎందుకు?. కవిసామ్రాట్ విశ్వనాథవారు చెప్పిన సమాధానమే చెప్పాల్సి వస్తుంది. రోజూ తినే ఆహారమే కదా, మళ్ళీ మళ్ళీ తింటున్నాం. అయితే అందులో కొంత ప్రత్యేకత ఉండాలి కదా! అయితే, మహాభారతాన్ని అధ్యయనం చేయించే దిశానిర్దేశం చేస్తుందా? అంటే తప్పనిసరిగా మహాభారతాన్ని చదవాల్సిందే. ఆ అవసరాన్ని పరిశోధన దృష్టితో చూసేవారికి తప్పదు. కథా క్రమాన్ని మార్చారు. తద్వారా విసుగు అనిపించదు. దీనివల్ల మరింత సొగసే వచ్చింది.

ఏదైనా ఒక కథ చదవగానే పదిమంది పాఠకుల మనసుల్లో పాత్రలు పది రూపాల్లో చోటు చేసుకోవడం సహజం. వేల సంవత్సరాలుగా ప్రజల్లో నానుతున్న కథల్లోని పాత్రల గురించి వేరే చెప్పాలంటే దానికి తగిన ఆధారాలు, మూలాలు పగడ్బందీగా సిద్ధం చేసుకోవాలి. లేకపోతే ఎంత రాద్ధాంత మౌతుందో యార్లగడ్డవారు తెలియనివారుకాదు. అప్పటికే కొంతమంది పెద్దలు హెచ్చరించే ఉంటారు. కానీ సాహిత్య చర్చలు, వాదాలు జరగాలి. ఇదికూడా ఒక అధ్యయనంలో భాగమే కదా. అందునా క్లిష్టమైన సాంఘిక, సాంస్కృతిక సంబంధాలతో పెనవేసుకుపోయిన కథ. అయినా వెనుకడుగు వెయ్యలేదు. ఇదే నిరంకుశత్వం. తన రచనలోని చదివించే శక్తి ఉందన్న నమ్మకమే దానికి నిదర్శనం. ఈ నవల గురించి చర్చించే ముందు ద్రౌపది పేరుతో వచ్చిన కొన్ని నవలలను చూద్దాం.

'ద్రౌపది' పేరుతో కె. రామలక్ష్మి ఒక నవలని, కోడూరు ప్రభాకరరెడ్డి ఒక నవలికను రాశారు. 'యాజ్ఞసేని' పేరుతో ప్రతిభారాయ్ ఒరియాలో ఒక నవలను రాశారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ద్రౌపది పేరుతో నవలను రాశారు. ఆ తర్వాత వచ్చిన నవల 'సౌశీల్య ద్రౌపది'. దీన్ని కస్తూరి మురళీ కృష్ణ రాశారు. వీటిలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రాసిన నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి వచ్చింది.

'శ్రీ విల్లుపుత్తూర్ భాగవతార్' రూపొందించిన 'విల్లుపాట్టు' అన్న తమిళ బృంద గానంలో విషయాలను విని, కె.రామలక్ష్మి ఆనందించారు. తమిళంలోని 'ఇలక్కణ' కావ్యంలోని అందచందాలు గమనించారు. ఆ శైలిని దృష్టిలో పెట్టుకొని ద్రౌపది కథను ద్రౌపది నవలగా చెప్పే ప్రయత్నం చేశారు, రామలక్ష్మి. యుద్ధానంతరం ఏడుస్తున్న వీరుల భార్యలరోదనకు కారణం తనే అని ద్రౌపది భావించింది. ఆమెను ఉద్దేశించి కుంతి– 'నిండు సభలో నీకు చేయరాని పరాభవం చేసినప్పుడు... ఈ స్త్రీలు తమ భర్తల్ని, సోదరుల్ని, సంతానాన్ని నిలదీసి ఆపగలిగారా? ఒక్కరైనా ఆపే ప్రయత్నం చేశారా? లేదే. అప్పుడు ఊరుకున్న ఈ స్త్రీలకు ఇప్పుడు తమవారి చావుకోసం దుఃఖించే హక్కు ఉందేమోకానీ, దానికి కారణం నువ్వు అనే హక్కు వారికి లేదు. అది వారి మానసిక దౌర్బల్యానికి నిదర్శనం. అవమానిస్తుంటే చూస్తూ ఊరుకున్న వీళ్ళే దాని ఫలితం అనుభవించ లేకపోతున్నారు అంతే! ఇది స్త్రీ జాతి చేసుకున్న స్వయంకృతాపరాధం. తమ సాటి స్త్రీకి జరిగిన అవమానానికి, పరాభవానికి స్పందించనివీరు తమకు కీడు జరిగిందని, దానికి నువ్వే కారణం అని అనుకోవడం ఆత్మ తృప్తి కోసమే. అయినా దాన్ని వారు అనుభవించక తప్పదు' అనడం గమనించదగింది.

పాంచాలదేశపు యువరాణి, ద్రుపద మహారాజకుమార్తె, పంచ మహాపతివ్రతల్లో ఒకతె, మహాభారత సంగ్రామానికి కారకురాలు అయిన ద్రౌపది కథావస్తువుగా ఇప్పటికే ఎన్నో గ్రంథాలు వచ్చాయి. చాలా వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. అయితే ఇంతకు మునుపు వచ్చిన ఈ అన్నింటికన్నా విభిన్నమైనది, విలక్షణమైనది, ఆమె అంతరంగానికి అద్దం పట్టిందా అన్నట్లుగా ఒడియా రచయిత్రి ప్రతిభారాయ్ రచించిన యాజ్ఞసేని నవల సాగింది.

ఒక లేఖరూపంలో కృష్ణ (ద్రౌపది) శ్రీకృష్ణుడికి తన మనోగతాన్ని చిత్రిస్తున్నట్లుగా నవలని ప్రారంభించడం ద్వారా ఆరంభంలోనే వైవిధ్యాన్ని చూపించారు రచయిత్రి. ముగింపు వరకు ప్రతి వాక్యంలోనూ నవ్యత ఉట్టిపడుతూ విడవకుండా చదివిస్తుంది. సున్నిత హృదయురాలు, అతిలోక సౌందర్యవతి, స్త్రీత్వానికే మారుపేరు అయిన ద్రౌపది కర్మ, జ్ఞాన, శక్తులను మూర్తీభవించిన విదుషీమణి, భక్తురాలు. లోకంలో ఏ స్త్రీ ఎదుర్కొనటువంటి వింత

పరిస్థితి ఆమెది. ధర్మం కోసం పంచపతులకు సతి కావడంవల్ల కౌరవుల ద్వారా ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కోవలసి వచ్చింది.

భిన్నమనస్కులైన పంచపాండవుల సుఖదుఃఖాలలో నిరంతరం పాలుపంచుకుంటూ ఎన్నో కష్టాలకు, దుఃఖాలకు గురయినా సరే, మనోనిబ్బరంతో అన్నింటినీ ఓరిమితో సహించింది. ఇవన్నీ అన్ని నవలలలోనూ సాధారణంగా ఉండే విషయాలే. అయితే కృష్ణ అనే పేరు ద్రౌపదికీ, సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడి అవతారమైన శ్రీకృష్ణుడికీ గల అవినాభావ సంబంధాన్ని, వారిద్దరికీ ఒకరిపై మరొకరికిగల అవ్యాజమైన, నిష్కళంకమైన ఆప్యాయతానుబంధాలను, ప్రేమానురాగాలను అత్యద్భుతంగా వర్ణించడం యాజ్ఞసేని నవలలో బాగా కనిపిస్తుంది.

కోడూరు ప్రభాకర రెడ్డి మార్కండేయాది పురాణాల ఆధారంగా ద్రౌపదీ తత్త్వాన్ని ద్రౌపది నవలికలో నిరూపించారు. ఇరావతీ కార్వే యుగాంతం అన్న గ్రంథాన్ని రాస్తూ, 'ద్రౌపదికి కర్ణుడిమీద మనసు కలగలేదు. కానీ జైన పురాణంలో ఒక కథనం కనిపిస్తుందన్నారు. మహాభారతంలో ఎక్కడా ప్రస్తావించలేదు'(యుగాంతం, పుట119) అని తెలిపారు. అయితే ప్రభాకర రెడ్డి ద్రౌపది పాత్రను వేదాంతపరంగా సమన్వయంచేసి చూపారు. ద్రౌపదిలో ఉన్న మంచి విషయాలను విశ్లేషించే ప్రయత్నంలో భాగంగా దానికి అనుకూలమైన అంశాలను చేర్చడం ద్రౌపది నవలిక లోని ప్రత్యేకత.

యార్లగడ్డ వారి ద్రౌపది నవలలో ఉన్న అసందర్భాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ, ద్రౌపదిని సౌశీల్యవతిగా చిత్రించే నవలిక కస్తూరి రాసిన "సౌశీల్య ద్రౌపది". యార్లగడ్డ వారి ద్రౌపది నవలలో అసందర్భ వర్ణనలను తీసుకొచ్చి ఉదాత్త శీలవతి అయిన ద్రౌపదిని వక్రీకరించారని వీరి భావన. దీనికి తగిన ఆధారాలను కూడా పేర్కొన్నారు, మురళీకృష్ణ. ఇప్పుడు యార్లగడ్డ వారి నవలకు వెళ్దాం.

'ద్రౌపది' పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆదివారం అనుబంధంలో ధారావాహిక నవలగా ప్రచురితమైంది ఈ రచన. తర్వాత నవలగా అచ్చువేసారు నవలా రచయిత యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. అందరికీ తెలిసిందే మళ్ళీ చెప్పాలంటే ఏదో ఆకర్షణ ఉండేలా కొత్త తరహాగా చెప్పాలి. కాబట్టి ఎప్పటికప్పుడు కళాకారులు, రచయితలు మొదలైనవారు కొన్ని ప్రయత్నాలు

చేస్తూ ఉంటారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఒడిస్సాలో ప్రతిభారాయ్ రాసిన కల్పనలు కొన్నిటిని తీసుకొని మరిన్ని పోకడలను సృష్టించి, ద్రౌపది నవలని రాసిన వారు యార్లగడ్డ.

ఈ నవలలో ద్రౌపదిని ఒక దేవతగానో, అతీంద్రియశక్తిగానో చూపలేదు. ఆత్మీయంగా, ఆదర్శంగా ఉండే పాత్రగా చూపించదలచారు. ఆధునిక స్త్రీవాదధోరణిని కొంత అన్వయించి, ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నమూ చేశారు. స్త్రీ చైతన్యాన్ని, చరిత్రలో స్త్రీల గురించి అధ్యయనం చేయవలసిన ఆవశ్యకతను తెలపడం ఈ నవల ఉద్దేశ్యం. ఇంకా ముందుకు వెళ్ళి చెప్పాలనుకుంటే, స్త్రీలే చరిత్రను నిర్ధారిస్తారని నిరూపించే ప్రయత్నం చేశారు. మహాభారత చరిత్రలో ద్రౌపదిని ప్రధాన భూమికగా చేసి, తనకు వచ్చిన అపవాదుల్ని ఆమె ఎలా ఎదుర్కొందో తెలిపారు.

'అంబ, అంబాలికలను భీష్ముడు స్వయంవరంనుంచి ఎత్తుకుపోవడం భారతానికి నాంది. కంసుణ్ణిచంపడం ద్వారా కృష్ణుడికి జరాసంధుడితో వైరం వచ్చింది. దాంతో జరాసంధుడు కృష్ణుడిపై దండెత్తాడు. రుక్మిణిని ఎత్తుకుపోయి వివాహం చేసుకోవడంవల్ల, తనకు దక్కవలసిన స్త్రీని ఆయన ఎత్తుకు పోయాడని శ్రీకృష్ణుణ్ణి శిశుపాలుడు ద్వేషించాడు. ఈ వైరం జరాసంధ, శిశుపాలవధతోగాని పూర్తికాలేదు. రాజసూయయాగంలో చిందిన రక్తం శిశుపాలుడి నెత్తురు నేలలో ఇంకక ముందే భారతాన్ని నెత్తుటి ప్రవాహంలో నింపే దారుణమైన ఘటన ఒకటి జరిగింది'(ద్రౌపది, పుట.176) అంటూ అప్పటికి జరిగిన స్త్రీల చరిత్రను తెలుపుతున్నారు. ఇంకో అద్భుతమైన అపురూప సౌందర్యవతి అయిన ద్రౌపది, స్వయంవరంనుంచి యుద్ధంవరకు ప్రతి ఒక్కరి హృదయాల్లోనూ అగ్నిజ్వాలలను రేపింది. భూమికోసం, స్త్రీలకోసమే యుద్ధాలు జరిగాయి. ఈ రెండిటినీ సమన్వయించారు, రచయిత. ఈ అంశాన్ని వివరిస్తూ, యస్. జైపాల్ రెడ్డి ఈజిప్టుకు చెందిన క్లియోపాత్రతో ద్రౌపదిని పోల్చారు (పుట.12). ప్రతిపురుషుడి వెనుక ఒక స్త్రీ ఉంటుందని పెద్దలు చెబుతారు. అయితే ఇక్కడ అయిష్టంగానే ద్రౌపది యుద్ధంలో భాగస్వామ్యం వహించడం ప్రత్యేకం. దీనిలో ద్రౌపది ఆధిపత్యాన్ని పరోక్షంగాను, ప్రత్యక్షంగాను పోషించిందని రచయిత సూచించారు.

కర్ణుణ్ణి ద్రౌపది ఆరవ భర్తగా స్వీకరిస్తుంది అన్నది కృష్ణుడు. ఇది కేవలం ఒక రాజకీయ ఎత్తుగడ కోసం చేసిన ప్రతిపాదనగా ఈ రచయిత చెప్పారు. ఆ ప్రతిపాదన విషయంలో కృష్ణుడు, ద్రౌపది దగ్గర అనుమతి తీసుకోలేదు. అందుకే ఆమె కృష్ణుణ్ణి నిలదీసింది. కర్ణుడు తిరస్కరిస్తాడని తెలిసే చేశానని, యుద్ధ నివారణ యత్నమని అతడిని మానసికంగా క్రుంగ దీశానని(తేజోవధ), కృష్ణుడు వివరణ ఇచ్చుకుంటాడు(పుటలు 55,56). ఇది ద్రౌపదిని ఉదాత్తీకరించిన సన్నివేశ కల్పన.

స్త్రీలకు లైంగిక స్వేచ్ఛను ఇవ్వాలనడం రచయిత దృక్పథంగా కనిపిస్తుంది. మాహిష్మతీపురం మీద దండెత్తి నప్పుడు అక్కడ స్త్రీలు విధి, నిషేధాలు పట్టించుకోకుండా యథేచ్ఛగా కామోపభోగాలు ఆస్వాది స్తున్నారు. 'మదవతులంతా తమకు నచ్చిన వాళ్ళను తీసుకెళ్లి భర్తముందే యథేచ్ఛగా శృంగార క్రీడలను అనుభవిస్తున్నారు' అని సహదేవుడు ద్రౌపదితో చెప్తాడు. దానికి ద్రౌపది విరగబడి నవ్వి, స్త్రీలకు కూడా వాంఛలుంటాయని, సుందరులైన స్త్రీలను చూసినపుడు పురుషుడి మనసు ఎలా చలిస్తుందో, మన్మథులైన పురుషుల్ని చూసినప్పుడు స్త్రీలమనస్సుకూడా చలిస్తుందని ద్రౌపది సహదేవుడితో అంటుంది. అంతేకాదు స్త్రీ పురుషుల స్వేచ్ఛనుకూడా కొన్ని సామాజిక ప్రమాణాలు, పరిస్థితులు నిర్దేశిస్తాయని' తన అభిప్రాయంగా ద్రౌపది చెబుతుంది(పుట.174). ఇది సామాజిక అంశాలను, స్త్రీ స్వేచ్ఛను తెలుపుతుంది. ఇలా రచయిత సామాజిక అంశాలను పాత్రల అభిప్రాయంగా చిత్రించాడు.

స్త్రీలపట్ల ఆరాధనా తత్త్వం కూడా మరో ఉద్దేశంగా కనిపిస్తుంది. 'అందం ప్రకృతి ఇచ్చిన వరం. సౌందర్యాన్ని ఆరాధించడం, ఆస్వాదించడం అందరికీ సాధ్యంకాదు అంటూ ద్రౌపదిని అవమానించడం తప్పే అని చాలా మంది కురుసభలో అనుకున్నారు. కానీ, ద్రౌపది సౌందర్యాన్ని చూడాలని, పుట్టుగుడ్డివాడైన ధృతరాష్ట్రుడు ఆమె సౌందర్యం చూడలేక పోయినందుకు తన అంధత్వాన్ని తిట్టు కున్నాడు. తన తల్లి వేదవ్యాసుడితో సంగమించినప్పుడు ఎందుకు కళ్ళు మూసుకున్నదని ధృతరాష్ట్రుడు బాధపడ్డాడు. ఆ తర్వాత తన ఆలోచన మంచిదికాదని తానే నిందించుకున్నాడు. స్త్రీ పట్ల ఎంత ఆరాధన ఉన్నా ఆచరించలేక అబలగా తయారు చేస్తున్నారని,

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1812](http://kinige.com/kbook.php?id=1812)**

*** * ***